ప్రజాశక్తి
గురువారం 26 జూన్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'వెలిగొండ'కు 2026లో కృష్ణా జలాలు

- మానవత్వం లేని మనిషి జగన్
- జగన్‌తో రాష్ట్ర ప్రజలకు భద్రత లేదు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం క్రమశిక్షణ, నిబద్ధతతో వెలిగొండ ప్రాజెక్టు పనులు చేపడుతుందని, హెడ్ వర్క్స్ 40 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026 సంవత్సరంలో కృష్ణా జలాలు వెలిగొండకు వచ్చేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన టిడిపి కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఉనికి కోసమే జగన్‌రెడ్డి రౌడీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వైఎస్ జగన్‌తో రాష్ట్ర ప్రజలకు భద్రత లేకుండా పోయిందన్నారు. పర్యటనల పేరుతో జగన్ బల ప్రదర్శనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన పొదిలి, పల్నాడు ప్రాంతాలే ఇందుకు నిదర్శనమన్నారు. పోలీసుల నిబంధనలు ఉల్లంఘించటంతో ఇలాంటి హింసాత్మక ఘటనలు చెలరేగాయన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి విగ్రహం పెట్టడం హాస్యాస్పదమని, ఆ మరణానికి కూడా జగనే కారణమన్నారు. ప్రజలలో ఆదరణ కోల్పోయిన జగన్‌రెడ్డి మళ్లీ ఏదొక రూపంలో జనంలో అలజడి రేపాలని చూస్తున్నారన్నారు. కారు కింద పడిన సింగయ్యను కాపాడకపోగా జగన్ పట్టించుకున్న పరిస్థితి కూడా లేదన్నారు. మానవత్వం లేని మాజీ సిఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజాస్వామ్యంలో ▶ 3లో

'బంగినపల్లి'కి పురుగు దెబ్బ

- కిలో రూ.20 అన్నా.. కొనేవాళ్లు కరువు
- బెంగుళూరు మామిడి అడిగే నాథుడే లేడు..
- కేజీ 3 రూపాయలకే అమ్మకం
- కుదేలవుతున్న మామిడి రైతు

ప్రజాశక్తి-శింగరాయకొండ

పూత దశ నుంచి మామిడి రైతుకు వాతావరణం అనుకూలించడం లేదు. పిందె దశలోనూ ఎన్నో మందులు కొట్టి దానిని కాపాడుకున్నారు. సకాలంలో వాతావరణం అనుకూలించకపోవడంతో మామిడి రైతుకు ఆటుపోట్లు ఈ సంవత్సరమూ తప్పలేదు. వాతావరణం అనుకూలించకపోవడంతో జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాల దెబ్బకు మామిడి రైతు ఈ సంవత్సరం కోలుకునే పరిస్థితి లేకుండా పోయింది. కాయ దిగుబడి లేనప్పటికీ బంగినపల్లి మామిడిధరలూ ఒక్కసారిగా మొదటి వారంలో కేజీ రూ.100 వరకు ఉన్నాయి. ఆ వర్షాల దెబ్బకు రోజురోజుకూ పది రూపాయలు తగ్గుకుంటూ ప్రస్తుతం కేజీ రూ.20, రూ.30 అన్నా బంగినపల్లి మామిడికాయ కొనే పరిస్థితి లేకుండా పోయింది.

ప్రస్తుతం బంగినపల్లి మామిడి కాయను కదిలిస్తే పైన కాయ బాగానే ఉన్నప్పటికీ లోపల కాయ పండిన తర్వాత అన్నీ పురుగులే ఉంటున్నారు. ఆ పురుగులు చూసిన తర్వాత కాయ తినాలన్నా, కొనుగోలు చేయాలన్నా జనం భయపడుతున్నారు. బంగినపల్లి మామిడి కాయలను ఉలవపాడు, గుడ్లూరు మండలాలతో పాటు శింగరాయకొండ ప్రాంతాల నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు ప్రాంతాలకు ఆ ప్రాంత నుంచి వ్యాపారులు వచ్చి ఈ ప్రాంతంలో ఈ కాయలను కొనుగోలు చేసుకుని లారీల్లో తరలించుకొని పోయే పరిస్థితి ఎప్పుడూ ఉండేది. అయితే ఈ సంవత్సరం బంగినపల్లి మామిడికాయ పరిస్థితి చూడటానికి బాగా ఉన్నప్పటికీ మామిడికాయ పండిన తర్వాత తినాలంటే ఆ పురుగుల దెబ్బకు జనం కొనడానికే భయపడుతున్నారు. మొదట్లో కేజీ రూ.100 ఉన్నప్పటికీ ప్రస్తుతం రూ.20

రూపాయలకు కూడా కొనే పరిస్థితి లేకుండా పోయింది. దీని దెబ్బకు రైతులు తల్లడిల్లిపోతున్నారు. ఇక కౌలుకు తీసుకున్న మామిడి రైతు పరిస్థితి అయితే తోటలు వదిలేసి వెళ్లిన పరిస్థితి ఇక్కడ కనిపిస్తోంది. కేవలం పూత పిందెదశలో విపరీతంగా వచ్చిన మంచు కాయ దశలో విపరీతంగా వచ్చిన ▶ 2లో

కార్మిక అధికారులతో చర్చలు సఫలం

గుంటూరు జెసిఎల్ సమక్షంలో చర్చలు ▶ 6లో

నాటుసారా రహిత జిల్లాగా బాపట్ల

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాటుసారా రహిత జిల్లాగా బాపట్ల నిలిచిందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన కమిటీ జిల్లా స్థాయి సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. నాటు సారా ఉత్పత్తిని బాపట్ల జిల్లాలో పూర్తిగా అరికట్టామని జిల్లా కలెక్టర్ చెప్పారు. నవోదయం 2.0 కింద నాటు సారా నిర్మూలన పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దష్టి సారించిందన్నారు. నవోదయం 2.0 ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు గడిచిన రెండు నెలల్లో విస్తతంగా దాడులు నిర్వహించి ▶ 2లో

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎస్పీ దామోదర్, జిల్లా అధికారులు

మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

- అన్ని వర్గాల ప్రజల్ని భాగస్వాములు చేయాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ దిశగా విస్తత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్య రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టే కార్యక్రమ నిర్వహణపై కలెక్టర్ జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, ఏఎస్పి కె.నాగేశ్వరరావులతో కలిసి బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అనుబంధంగా అన్ని జిల్లాలలోనూ అవగాహన కార్యక్రమాలు ▶ 3లో

అమృతమూర్తికి అశ్రుతాంజలి...

ఇంటి నిండా నీ జ్ఞాపకాలే
మా గుండెల నిండా మీ తీపి గుర్తులే
మా కనులు నిండా మీ ప్రేమ వాత్సల్యాలే
ప్రతిక్షణం మెదులుతున్నాయి మంచికి మారుపేరుగా నిలిచిన
కీ॥శే॥ బొక్కిసం ఉపేంద్ర చౌదరి గారి
అకాల మరణానికి చింతిస్తూ ఆయన పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ....
శోకతప్త హృదయాలతో

కీ॥శే॥ శ్రీ బొక్కిసం ఉపేంద్ర చౌదరి గారు
కొండేపి మాజీ వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు.
మరియు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు. సాగునీటి అధ్యక్షులు
జననం: 11-09-1978 మరణం: 08-06-2025
కట్టావారిపాలెం, కొండేపి

నాన్న-అమ్మ
బొక్కిసం సుబ్బారావు- ప్రమీల
భార్య: బొక్కిసం ఉదయలక్ష్మి
కుమారుడు: బొక్కిసం అర్జున్ చౌదరి
అన్న- వదిన
బొక్కిసం ప్రసాద్ (లేట్)- సుజాత
కుమార్తె:- మౌనిక,
కుమారుడు:- శివ చరణ్

పెద్దకర్మ: తేదీ.. 26-06.2025 గురువారం నాడు కొండేపి మండలం కట్టావారిపాలెం గ్రామంలో మా గృహమునందు జరుగును.. కావున తెలియపరచడమైనది

'బంగినపల్లి'కి పురుగు దెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

వర్షాల తాకిడి బంగినపల్లి మామిడికాయలపై పడిపోయింది. కాయలను ప్రస్తుతం కొనేవాళు కనిపించడం లేదు. బంగినపల్లి మామిడికాయల పరిస్థితి ఇలా ఉంటే బెంగళూరు మామిడికాయలు పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. కాయలు బాగానే దిగుబడి అయ్యాయి. అయితే ఈ బెంగళూరు మామిడికాయలను జ్యూస్ ఫ్యాక్టరీ వాళ్లు ప్రతి సంవత్సరం కొనుగోలు చేస్తారు. ఈ ఏడాది వాటిపట్ల కన్నెత్తి చూడా చూడలేదు. దీంతో కేజీ కేవలం మూడు రూపాయలకు మించి అమ్ముడు పోవడం లేదు బెంగళూరు మామిడికాయ విపరీతంగా పండే చిత్తూరు జిల్లాలో కేజీ రూ.5 అన్నా కొనుగోలు చేసే వాళ్లు లేక లారీలకు లారీలు తీసుకొచ్చి రోడ్డు మీద పడేస్తున్నారు. ఉలవపాడు, శింగరాయకొండ, గుడ్లూరు ప్రాంతాల్లో బెంగుళూరు మామిడికాయలు చెట్టుకే ఉంచి పండిన తర్వాత మార్కెట్లోకి తీసుకొచ్చి కేజీ మూడు రూపాయలకు, నాలుగు రూపాయలకు విక్రయిస్తున్నారు. మామిడి రైతుకు ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు. కేజీ మూడు రూపాయలు అన్న మామిడి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని మామిడి కౌలు రైతులు చెబుతున్నారు. జ్యూస్ ఫ్యాక్టరీ వారు రాకపోవటతోనే మామిడికాయలు ఈ పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు.. ప్రభుత్వాలు ఆదుకుంటే తప్ప మామిడి రైతు పరిస్థితి ముందుకు సాగేలా లేదని రైతులు చెబుతున్నారు. కేవలం తోటలో ఉన్న చివరి దశ మామిడికాయలు ఈ నెలాఖరు వరకే ఉంటాయని, వాటిలో కూడా పురుగులు ఉండడంతో ఎవరూ కొనుగోలు చేసే వాళ్ళు లేకపోవటంతో ఎక్కడ కాయలు అక్కడే వదిలేస్తున్నట్లు మామిడి రైతులు చెబుతున్నారు. మామిడి రైతు ఈ సంవత్సరం నష్టాల ఊబిలో కూరుకుపోయారు.

నాటుసారా రహిత జిల్లాగా 'బాపట్ల'

(మొదటిపేజీ తరువాయి)

5,240 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామస్థాయి, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కమిటీలు నియమించామన్నారు. కమిటీలు సమర్ధంగా పనిచేయడంతోనే 17 గ్రామాలలో నాటుసారా తయారుచేసే వ్యక్తులను గుర్తించామన్నారు. 42 కేసులు నమోదు చేశామన్నారు. 34 మందికి పునరావాస కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. 64 మందిని బైండోవర్ చేశామన్నారు. బైండోవర్ చేసిన వారిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు దత్తత తీసుకున్నారన్నారు. నాటు సారా రహిత జిల్లాగా బాపట్లను చేయడమే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేశారని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ హేమంత్ నాగరాజు తెలిపారు. బాపట్ల, చీరాల, రేపల్లె, నగరం మండలాలలో నాటు సారా ఉత్పత్తి గతంలో జరిగేదని చెప్పారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి దయాసాగర్, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి బి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ జనార్ధనరావు బాపట్ల,రేపల్లె ఆర్‌డివోలు పి గ్లోరియా,రామలక్ష్మి, డిపివో ప్రభాకర్, డిఎఫ్‌వో వినోద్ కుమార్,డిఆర్‌డిఎ పీడి శ్రీనివాసరావు, జిల్లాలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - రాచర్ల : రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఎం పద్మజ, ఎస్.సుజాత, జి.శ్రీనివాసులు అనే ఉపాద్యాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎల్. రామ్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు అందించిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై ప్రెస్, పోలీస్ అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చౌడయ్య బుధవారం హెచ్చరించారు. పోలీసులు, జర్నలిస్టులు కానివారు తమ వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగే వారి వాహనాలన తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, కార్లపై పోలీసు, ప్రెస్ స్టికర్లు కలిగిన వాహనాలను తనిఖీ చేస్తామన్నారు. ఈ తనిఖీలలో సంబంధం లేని వారు స్టిక్కర్లు అతికించినట్లు గుర్తిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

CHANGE OF NAME

I, **Thatipamula Nagarjuna Babu,** (Old Name) **S/o. Thatipamula Satyanarayana** (late), residing at 2-231, Nehru Colony 3rd Line, Opp.Padmavathi Functional hall, Guntur Road, Ongole - 523001, Prakasam District, Andhra Pradesh, India.
I have changed my name as **Thatipamula Nagarjuna** (New Name), **S/o. Thatipamula Satyanarayana,** hereafter my name is known as **Thatipamula Nagarjuna** (New Name) **S/o. Thatipamula Satyanarayana.**

27న మండల సమావేశం

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్ : గిద్దలూరు మండల సమావేశం ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ డివి. సుబ్బారావు తెలిపారు.సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు ,మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

బహిరంగ ప్రకటన

ది. 25-06-2025

నాక్లయింటు అయిన బాపట్ల, జిల్లా వేమూరు మండలం, పెరవలి గ్రామం డోర్ నెం.2-88/ఎ. కాపురస్తులైన మోర్ల సాయి తండ్రి మోర్ల నాంచారయ్య గారి సంజాయిషి పొంది తెలియచేయునది ఏమనగా కొల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 85/1984 గా రిజిష్టరు కాబడిన లింకు దస్తావేజు ద్వారా పెరవలి గ్రామపంచాయితీ లోని విక్రయ ఆస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ దస్తావేజులను ది.23-06-2025న ఫోటోస్టాట్ తీయించుకొని వేమూరు జిరాక్స్ షాపు వద్ద నుండి ఇంటికి వచ్చుచుండగా మార్గమధ్యములో లింక్ దస్తావేజు నెం. 85/1984, డాక్యుమెంట్ పోగొట్టుకొనియున్నాడు. వెరిటాన్ ఫైనాన్స్ తెనాలి బ్రాంచి వారి నుండి నా క్లయింటు రుణము తీసుకొనుటకు ప్రయత్నము చేయుచున్నాడు. ఒరిజినల్ దస్తావేజు లింకు డాక్యుమెంట్ పోయినందున సర్టిఫైడ్ కాపీని బ్రాంచికి ఇచ్చుచున్నాడు. కావున లింక్ దస్తావేజు నెం. 85/1984, ఈ డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో లేద తెలిసేనయెడల నా క్లెయింటు చిరునామాకు గాని అడ్వకేట్ గారికి గాని తెలియజేయగలరు.

రుద్రపాటి రత్నపాల్,
అడ్వకేట్ & నోటరీ
అంకావారి వీధి కొత్తపేట, తెనాలి.
సెల్ నెం. **9346368595**

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P. No. 44/2025

Between:
The Kakateeya Mutually Aided Thrift and Credit Co-Operative Society Limited, Regd No. AMC/GNT/DCO/2001/532, Rep. by its Authorized person, Kothapeta, Tenali, Guntur District .... Petitioner
AND
Kolakaluri Mohan Rao, S/o Pothuraju, D.No. 600, 7th Lane, Indira Housing Colony, Kothapatnam Road, Ongole, Prakasam District - 523286 ... Respondent

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 24-7-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 24-7-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

గ్రామ పంచాయతీ కార్యాలయం
ఇనమనమెళ్ళూరు- మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2025 **టెండర్ ప్రకటన** **తేది:25-06-2025**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం ఇనమనమెళ్ళూరు గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇనమనమెళ్ళూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 2-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్‌కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	200
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	200
3.	ఎలక్ట్రీషియన్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	200
4.	ట్రాక్టర్‌డ్రైవర్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	200

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఇ.సునీత,** పంచాయతీ కార్యదర్శి
ఇనమనమెళ్ళూరు గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

పెద్దదోర్నాలలో మోస్తరు వర్షం

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని పలు గ్రామాలలో బుధవారం మోస్తరు వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఉక్కపోత భరించి వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వాన సంతోషం కలిగించింది. పంటల సాగుకు నీటి కొరత తొలగిపోనున్నదన్న ఆశతో రైతులు భూములను సిద్ధం చేయడం ప్రారంభించారు. వరి, మొక్కజొన్న, కంది, పత్తి వంటి ఖరీఫ్ పంటల సాగు పనులకు ఇది అనుకూల వాతావరణంగా మారింది.

గ్రామ పంచాయతీ కార్యాలయం
దోర్నాల- దోర్నాల మండలం

ఆర్.ఓ.సి.నెం.09/2025 **టెండర్ ప్రకటన** **తేది:24-06-2025**

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం దోర్నాల గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 12-30 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు (ఒక్కింటికి)
1.	టర్న్‌కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	4	రూ.100
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	18	రూ.100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	రూ.100
4.	డేటా ఎంట్రీఆపరేటర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	రూ.100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఎన్.శివకోటేశ్వరరావు,** పంచాయతీ కార్యదర్శి
దోర్నాల గ్రామ పంచాయతీ,
దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా,

గ్రామ పంచాయతీ కార్యాలయం
లింగంగుంట- మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2025 **టెండర్ ప్రకటన** **తేది:25-06-2025**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. లింగంగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 2-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్‌కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	200
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	200
3.	ఎలక్ట్రీషియన్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	200

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఎం.శ్రీదేవి,** పంచాయతీ కార్యదర్శి
లింగంగుంట గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

గ్రామ పంచాయతీ కార్యాలయం
నేలటూరు - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2025 **టెండర్ ప్రకటన** **తేది:25-06-2025**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం నేలటూరు గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. నేలటూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 2-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్‌కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	200
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	200
3.	ఎలక్ట్రీషియన్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	200

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **జి.రేష్మ,** పంచాయతీ కార్యదర్శి
నేలటూరు గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

అర్హులందరికీ పరిహారం అందేలా కృషి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-సిఎస్‌పురం

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టపరిహారం రానటువంటి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నష్టపరిహారం రాని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన రైతులు తమకు నష్టపరిహారం ఇవ్వకుండానే తమపొలాల్లో రోడ్డు వేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రికార్డులు సక్రమంగా ఉండి నష్టపరిహారం రాని రైతులందరికీ కూడా వారి రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులతో మాట్లాడి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా ముండ్లమూరు పరిధిలో కొంతమంది రైతులు తమ పేరు మీద పట్టా ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో తమ పేరు తొలగించారని దీనివల్ల బ్యాంకు లోన్లు రెన్యువల్ చేసుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని, అలాగే రైతు భరోసా డబ్బులు కూడా తమకు రావడంలేదని తెలిపారు. వీటన్నింటినీ పరిశీలించి తగు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రికార్డులు సక్రమంగా లేకుండా పేర్లు లేనటువంటి రైతులకు త్వరలో ఏర్పాటు చేయబోయే అసైన్మెంట్ కమిటీలో పేర్లను చేర్చి మీ భూములు మీకే ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎవరూ కూడా నష్టపరిహారం రాలేదని రోడ్డు నిర్మాణ పనులను ఆపవద్దని అర్హులందరికీ నష్టపరిహారం వచ్చే విధంగా తాను కృషి చేస్తానని రైతులకు సూచించారు. అనంతరం గ్రామాల వారీగా వచ్చిన రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ హుస్సేన్, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సిఎస్.పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, దాసరి మల్లికార్జున, చెరుకుపల్లి వెంకటరెడ్డి, రైతులు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే ఉగ్ర

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-మద్దిపాడు

జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని గుళ్లపల్లి గ్రోత్ సెంటర్లో బుధవారం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టినప్పటి నుంచి పెట్టుబడిదారులు, కార్పొరేట్ ప్రయోజనాల కోసమే పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేటర్లకు కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు. గ్రోత్ సెంటర్లో గ్రానైట్, కెమికల్ ఫార్మా కంపెనీలలో కార్మికులు పనిచేస్తున్నారన్నారు.

మద్దిపాడులో కరపత్రాలు పంచుతున్న కాలం సుబ్బారావు

వెలిగండ్లలో సమ్మె నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఫ్యాక్టరీలలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాణాలు కూడా కోల్పోతున్నారని అన్నారు. నిర్దిష్టమైన పనిగంటలు లేవని, ఉద్యోగ భద్రత లేదని, వేతనాలు పెరగటం లేదని, ప్రతినెల సక్రమంగా చెల్లింపులు ఉండటం లేదని, జీతాలు, సౌకర్యాలు అడిగితే ఉద్యోగాలు అభద్రత మధ్య పనిచేయాల్సి వస్తుందన్నారు. పరిశ్రమలలో తనిఖీలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనిగంటలను 8 గంటల నుండి పది గంటలకు పెంచడం సరైన పద్ధతి కాదన్నారు. లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కి సంక్షేమ పథకాలు అమలు చేయాలని జిల్లా సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య డిమాండ్ చేశారు. బుధవారం వెలిగండ్ల మండల అంగన్‌వాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గంపై బానిసత్వాన్ని రుద్దటానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చిందని తెలిపారు. లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిందని, సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఎస్టీఈ, పిఎఫ్, ఈఎస్ఐ మండల స్థాయి బదిలీలు ప్రమోషన్లు అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన ఎఫ్ఎ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. అనంతరం జులై 9న జరిగే సమ్మె నోటీసును ప్రాజెక్టు అధికారి కృపవరం, ఏపీవో శ్రీనివాస నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల నాగేంద్రమ్మ, తాతపూడి ప్రమీల, రెడ్డెం తిరుపతమ్మ, ముక్కు వెంకట శ్రీలక్ష్మి, హుస్సేనమ్మ, ఫ్లోరెన్స్, అనసూయ, రమాదేవి, నారాయణమ్మ, ఈశ్వరమ్మ, సౌభాగ్యం, సరస్వతి, విజయలక్ష్మి, జ్యోతి, మల్లేశ్వరి, పగడాల చిన్న కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డెం బాలాజీ, చింతకాయల వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించటంతో జిల్లా కేంద్రమైన ఒంగోలులో గురువారం మధ్యాహ్నం నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, అనంతరం అక్కడి నుంచి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు ప్రత్యేక ర్యాలీ ఉంటుందన్నారు. విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా వర్కర్లు, ఇతర ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ వర్గాల ప్రజలను ఈ ర్యాలీలో భాగస్వాములను చేయాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ర్యాలీలో పాల్గొనే వారికి అవసరమైన ముందస్తు వైద్య సహాయం అందించేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

మాదక ద్రవ్య రహిత సమాజం కోసం గురువారం ఒంగోలులో జరిగే ర్యాలీ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పి ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందని, నగరంలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్ధాలను వివరించేలా రూపొందించిన పోస్టర్లను, నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్‌పి, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పేరు, ఇతర వివరాలను నమోదు చేస్తే డ్రగ్స్ వినియోగ వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సర్టిఫికెట్ జనరేట్ అవుతుందన్నారు. సమావేశంలో డిఆర్ఒ బి.చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, మెప్మా పీడీ శ్రీహరి, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, ఎక్సైజ్ ఎస్ఈ ఆయేషా బేగం, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, స్టెప్ సిఈఒ పి.శ్రీమన్నారాయణ, డిఎం,హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిటిసి సుశీల, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ కళ్యాణి, డిఈఒ ఎ.కిరణ్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల నుంచి వసూలు చేసిన నగదు..

ఎవరి జేబుల్లోకి వెళుతోంది..?

మండల సమావేశంలో అధికారులను ప్రశ్నించిన పైడిపాడు సర్పంచి

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలో పని చేస్తున్న ఉపాధి కూలీల వద్ద వారానికి రూ.100లు వసూలు చేస్తున్నారు.. వసూలు చేసిన ఆ నగదు ఎవరికి ఇస్తున్నారు.. ఒక్కో గ్రామంలో నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆ నగదు ఎవరి జేబులోకి వెళుతోందని పైడిపాడు సర్పంచి నాగినేని భాస్కర చౌదరి ప్రశ్నించారు. జరుగుమల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బెల్లం నిర్మల సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగింది. జరుగుమల్లి మండలంలో జాబ్ కార్డులు 9 వేలు ఉన్నాయని, ప్రతిరోజూ 3 వేల మంది కూలీలు పని చేస్తున్నారని ఏపీవో జ్యోత్స్న తెలిపారు. జరుగుమల్లి మండలంలో తాగు నీటి సమస్య లేదని, ఎక్కడైనా తాగు నీటి సమస్య ఉంటే తక్షణమే పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యుయస్ ఏఈ పాల్ రాజ్ తెలిపారు. గ్రామాల్లో మరమ్మతులకు గురైన బోర్లు వుంటే మరమ్మతులు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మురళి, వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ మురళి

సోదాలు చేస్తున్న పోలీసులు

వీరయ్యచౌదరి హత్యకేసులో నిందితుడి ఇంటిలో సోదాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితుడు అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ఆళ్ల సాంబశివరావు ఇంటిలో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. విచారణ అధికారి, ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా, సంతనూతలపాడు ఎస్ఐ అజయ్ కుమార్ సోదాలు నిర్వహించి ఆర్థిక లావాదేవీలు, చెక్కులు, ప్రామిసరీ నోట్లు, కీలకమైన పత్రాలు, ఖాతాల పత్రాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పలు అంశాలను అధికారులు పరిశీలించారు. కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాలు, నిందితుల సంబంధాలు వెలుగులోకి తీసుకురావడంపై పోలీసులు దృష్టి సారించారు. ముప్పా సురేష్ ఇంటి వద్ద వారి కుటుంబ సభ్యులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అర్ధవీడు

కొడుకు కర్రతో కొట్టడంతో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వివరాల మేరకు.. అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి గ్రామానికి చెందిన సంసాని లక్ష్మీ రంగయ్య (40) బుధవారం ఒంగోలు కిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. లక్ష్మీ రంగయ్య తరుచూ మద్యం సేవించి ఇంట్లో భార్య పిల్లలతో గొడవ పడేవాడు. సోమవారం మద్యం సేవించి భార్య తిరుపతమ్మను కొడుతుండగా పక్కనే ఉన్న కుమారుడు రంగ ఆంజనేయులు తల్లిని కాపాడే యత్నంలో కర్రతో కొట్టాడు. లక్ష్మీ రంగయ్యకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఒంగోలు కిమ్స్‌కి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి-కనిగిరి

లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకున్నా చట్ట రీత్యా నేరమని కనిగిరి ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై డివిజన్ స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ సలహా కమిటీ సమావేశాన్ని ఆర్‌డిఒ ఆఫీస్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గర్భస్థ శిశువులను కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. పిసి, పి.ఎన్.డి.టి చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యువల్, ఆకస్మిక తనిఖీలు సంబంధిత అధికారులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్ఎంపీ వైద్యుల వైద్య చికిత్సలపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై డాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సుజన మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ లీగల్ సభ్యులు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమతి, ఎ.ఎస్.ఐ ఎ.భాస్కర్ రావు, బంగారు బాల్యం సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ పాల్గొన్నారు.

'వెలిగొండ'కు 2026లో కృష్ణా జలాలు

(మొదటిపేజీ తరువాయి)

జగన్ ఉండే అర్హత లేదని మంత్రి పేర్కొన్నారు. నాడు వెలిగొండ ప్రాజెక్టుపై వైసిపి కాకి లెక్కలు చెప్పిందని, పూర్తి కాని ప్రాజెక్టును పూర్తి చేశామని జగన్ రెడ్డి జాతికి అంకితం చేయడం హాస్యాస్పదమన్నారు. సమావేశంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయ కుమార్, టిడిపి దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు అసెంబ్లీ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి ఉమ్మడిగా శ్రమించాలి

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

సమస్యల పరిష్కారం కోసం జూన్ 30న మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ)ని అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. కాలనీలో దేవుడు చెట్టు వద్ద జరిగిన కాలనీ అభివృద్ధి కమిటీ సమావేశానికి వి ధనమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ గత నెల రోజులు నుండి కొత్తగా వేయవలసిన వీధి దీపాలు వేయకపోవడంతో పాముల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. రాత్రిపూట తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మంచినీటి బోర్లు నిరతరం రిపేర్లు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేసిన చాలాచోట్ల కనీస సదుపాయాలు లేకపోవడంతో పేదలు తీవ్రమైన ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని అన్నారు. పట్టణంలో ఇల్లు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్న ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకుని సదుపాయాలు కల్పించాలని కోరారు. పట్టణంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధికి రూ.35కోట్లు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. నియోజకవర్గం కేంద్రంలో పెద్ద సంఖ్యలో పట్టణంలో ఇల్లు నిర్మాణం చేసుకుని, నివాసం ఉంటున్న వారు పేదలు కాబట్టి ఎన్టీఆర్ నగర్ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి ధనమ్మ, దుర్గాదేవి, శ్రీనివాసరావు, కె వీరాంజనేయులు, సుధాదేవి, ఎస్కె గౌసే పాల్గొన్నారు.

కుర్చీలు బహూకరిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.5వేల విలువైన కుర్చీలు స్థానిక ఎస్‌టిఓ కార్యాలయానికి బుధవారం బహూకరించారు. కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కూర్చునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఎస్‌టిఓ షేక్ అబ్దుల్ ఖాదర్‌కు స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో వారణాసి రఘురామశర్మ, చుండూరి మురళీ సుధాకరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, మన్నం సుబ్బారావు, వి సునీత, జి అనూష, కె శ్రీనివాసరావు, టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బుక్స్ పంపిణీ చేస్తున్న తహశీల్దారు సింగారావు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పెద్దబడి) విద్యార్థులకు తహశీల్దారు పి సింగారావు, ఎంఇఒ జి వీరాంజనేయులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు సింగారావు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని అన్నారు. తల్లి, దండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని మంచి జీవితాలు పొందాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుండగా, దాతలు కూడా సహకరించటం ఆనందించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూనపాటి సాంబశివరావు, కోళ్లపూడి సురేష్ బాబు, మచ్చ వెంకటేశ్వర్లు, ఫణిదపు శ్రీనివాసరావు, కోటపాటి శ్రీనివాసరావు, ముదికిపూడి శర్మ, చేబ్రోలు రవిచంద్ర, కందుకూరు మల్లికార్జునచారి, మేడూరి శ్రీహర్ష, మేడూరి నాగేశ్వరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపసంచాలకులు జయలక్ష్మి

ముఖ ఆధారిత హాజరుతో రేషన్

ప్రజాశక్తి - రేపల్లె

జులై 1 నుండి అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులందరికీ ముఖ ఆధారిత హాజరు ద్వారా రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఒంగోలు రీజియన్ ప్రాంతీయ ఉప సంచాలకులు జయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సందర్శించి ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు అందరికి ఆధార్ ఉండేలా చూడాలని అన్నారు. అన్ని యాప్స్ నందు డేటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. అంగన్వాడీ ఆయాలు కూడా ప్రీస్కూల్ ఆక్టివిటీస్‌లో పాల్గొనాలని సూచించారు. అనంతరం పిల్లల పెరుగుదలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో సిడిపిఒ ఎం సుచిత్ర, సూపర్వైజర్లు సిహెచ్ హిమబిందు, టి రాధిక, విజయలక్ష్మి, మంజుల, నాగలక్ష్మి, మణిశంకర్, అరుణ, పి సుమన్, నిర్మలవేణి పాల్గొన్నారు.

టిడిపి, జనసేన, వైసిపిలు బిజెపికి దాసోహం

- పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపణ
- సూపర్ సిక్స్ హామీల వైఫల్యాన్ని ఎండగట్టాలి
- కాంగ్రెస్ ఓటు బ్యాంక్ సొంత గూటికి తెస్తాం
- రాహుల్ ప్రధానైతేనే విభజన హామీలు అమలు
- కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - చీరాల

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ముగ్గురు బిజెపికి దాసోహమై ప్రభుత్వ సంపద అంతా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన లేకుండా రాష్ట్ర అభివృద్ధిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. స్థానిక పద్మశాలియ కళ్యాణ మండపంలో మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నా కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఆది నుండి ప్రజల పక్షాన నిజాయితీగా పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. అమలు చేయని హామీలు ఎన్నికల ముందు ప్రజలకు చెప్పి నమ్మించి నేడు అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి స్వార్థపూరిత రాజకీయాలకు పునుకుందని అన్నారు. నేడు అధికారంలో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గతంలో అధికారంలో వైసిపి అధినేత మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ముగ్గురు బిజెపి తొత్తులేనని అన్నారు. రాష్ట్ర విభజన సమస్యలపై పోరాడే సత్తా కాంగ్రెస్‌కే ఉందని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌ను అధికారంలో తీసుకొచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ఆ మూడు పార్టీల కుట్రలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. రాహుల్ ప్రధానైతేనే విభజన హామీలు అమలు సాధ్యమని అన్నారు. ఆదిశగా కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. బిజెపిని గద్దె దింపక పోతే ప్రత్యేక హోదా ఎప్పుడూ రాదని అన్నారు. టిడిపి, జనసేన, వైసిపి మూడు పార్టీలు ఉన్నంత కాలం బిజెపిదే రాష్ట్రంలో రాజ్యం ఎలుబడి జరుగుతుందని అన్నారు. కాబట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఓటు బ్యాంక్ తక్కువగా ఉందని, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అన్ని పార్టీల్లో ఉందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. జిల్లాలో పార్టీ కమిటీలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముందుగా పట్టణంలోని ముంతవారిసెంటర్ నుండి మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైకు ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ముక్కోణపు పార్కు సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు, గడియార స్థంభం సెంటర్లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సయ్యద్ అలీమ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు విజయ్, జెడ్పిటిసి బండ్ల తిరుమలదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రాకుల శ్రీనివాసరావు, గోలి వెంకట్రావు, బలరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకురాతి పద్మిని, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - పంగులూరు

కోరిసపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పంగులూరు, అద్దంకి, కొరిశపాడు మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ ఉన్న కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు కొరిసపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి బుధవారం తెలిపారు. అద్దంకి మండలం కలవకూరు సెక్టార్లో తిమ్మాయ పాలెంలో కార్యకర్త పోస్టు, సహాయకురాలు పోస్ట్ జనరల్ కేటగిరి, సింగరకొండ పాలెంలో సహాయకురాలు పోస్టు బిసిడికి, పంగులూరు సెక్టార్లో బూదవాడ3లో సహాయకురాలు పోస్ట్, మేదరమెట్ల7 కేంద్రంలో సహాయకురాలు పోస్టు ఎస్సీకి కేటాయించినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2025 జులై 1కి 21 నుండి 35ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ నోటిఫైడ్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి కలిగిన అభ్యర్థులు లేని పక్షంలో 18నుండి 30ఏళ్లలోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేంద్రాలకు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు లేకుంటే 9వ తరగతి అర్హత పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు.

స్టవ్‌లు పంపిణీ చేస్తున్న నరేంద్రవర్మ

అంగన్‌వాడీలకు గ్యాస్‌స్టవ్, వంట పాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్షేత్రస్థాయిలో ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించేందుకు అంగన్‌వాడి కేంద్రాలకు పుస్తకాలు, వంట పాత్రలు, గ్యాస్ స్టవ్‌లు సరఫరా చేస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీలకు సమకూర్చిన ఇండక్షన్ గ్యాస్ స్టవ్‌లు, వంట పాత్రలు, ప్రీ స్కూల్ పుస్తకాలు అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. ప్రీస్కూల్ విద్యకై ఏర్పాటు చేసిన 3పిపి1, 4పిపి2 సిలబస్ పుస్తకాలు, నవ చేతన, ఆధార్, పుస్తకాలను అంగన్వాడీలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్ లక్ష్మీ పార్వతి, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో మార్పులు

మాట్లాడుతున్న పంగులూరు ఎపిఒ కె సంతోషం

ప్రజాశక్తి - పంగులూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొన్ని మార్పులు వచ్చాయని ఎపిఒ కె సంతోషం చెప్పారు. గతంలో కాకుండా ఇప్పుడు ఉపాధి శ్రామికులు పనిలో రెండు ఫోటో సార్లు తీసేదాకా పని ప్రదేశంలోనే ఉండాలని అన్నారు. ఉపాధి శ్రామికులు పనికి వెళ్లిన తర్వాత ఒక ఫోటో తీస్తారని, నాలుగు గంటల తర్వాత మరొక ఫోటో తీస్తారని చెప్పారు. ఈ రెండు ఫోటోలు తీసినదాకా పనిలో ఉంటేనే కంప్యూటర్లో పేమెంట్ జమ అవుతుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం పని చేస్తేనే పూర్తి స్థాయి డబ్బులు వస్తాయని, లేకుంటే ఎంత పని చేస్తే అంతకే డబ్బులు వస్తాయని చెప్పారు. కొలతల ప్రకారం చేయకపోతే ఉపాధి శ్రామికులకు డబ్బులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ఉపాధి శ్రామికులు పని ప్రదేశంలో చక్కగా పనిచేసుకొని, మంచి కూలి సాధించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు సహకరించాలని కోరారు.

ఉద్యాన వనం ప్రారంభిస్తున్న దృశ్యం

ఉద్యాన వనం ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

వేలమూరిపాడు రోడ్డులో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో 6వ వార్డు పరిధిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో రూ.2.30లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన చదలవాడ మోహనరావు, శ్రీధర కుమారి స్మారక మినీ ఉద్యాన వనం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పార్క్ నిర్మాణంలో మలాది శ్రీనివాసరావు, కొల్లి సురేంద్ర, దొడ్డపునేని భాస్కరరావు మంచి కృషి చేసి సుందరంగా తీర్చి దిద్దారని పేర్కొన్నారు. డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కంపా రజని హాజరయ్యారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, కోట అంజమ్మ, గృహ లక్ష్మి, కొల్లి సురేంద్ర, దొడ్డపునేని భాస్కరరావు, గడ్డమడుగు ఆంజనేయులు, పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, నాగినేని రామకృష్ణ, వికాస్ శ్రీ హరి, రఘురామశర్మ, అన్నంగి సుబ్బారావు, అలహరి హరిప్రసాద్, శేషారెడ్డి, పువ్వాడ రామ కోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ద్విచక్ర వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్‌పి దామోదర్

రోడ్డుప్రమాదాల నివారణే లక్ష్యం

16 కొత్త వాహనాలు ప్రారంభించిన ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన 16 కొత్త ద్విచక్ర వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్‌పి జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభించారు. మంగళగిరి డిజిపి కార్యాలయం నుండి వచ్చిన వాటిలో టివిఎస్ అపాచీ ఆర్‌టిఆర్ 160 సిసి ద్విచక్ర వాహనాలు 15, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ ఒకటి ఉన్నాయి. ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, ప్రథమ చికిత్స కిట్, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ కొత్త ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు మరింత వేగవంతంగా స్పందించే అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.పాండు రంగారావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు, తాలూకా సిఐ విజయకష్ణ, ఒంగోలు రూరల్ సిఐ ఎన్. శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ వి. సూర్యనారాయణ, ఆర్‌ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్లు అందరూ ఉన్నా..

సేవలు మాత్రం శూన్యం

మంత్రి స్వామి

ప్రజాశక్తి-కొండపి

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని, కొండపి సిహెచ్‌సిలో అందరు డాక్టర్లు అందుబాటులో ఉన్నా.. రోగులకు సేవలు అందించడంలో మాత్రం శూన్యంగా ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంపునకు ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు. బుధవారం నాడు కొండపి ప్రభుత్వ సిహెచ్‌సిలో ఎక్సరే విభాగాన్ని ప్రారంభించి.. ఆపరేషన్ థియేటర్ విభాగాన్ని, ఆసుపత్రిలో అభివృద్ధి పనులను మంత్రి స్వామి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు ఆశా వర్కర్లకు అదనపు ఇన్సెంటివ్‌లు అందజేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యేలు, టీడీపీ ఇన్‌ఛార్జ్‌లు పోటీ పడటం అభినందనీయమన్నారు. ప్రజలకు తమ వంతు సాయం చేసేందుకు ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు రావాలన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లకు ఇన్సెంటివ్ లు అందజేసిన దాతలకు, ప్రోత్సహించిన డాక్టర్లు, ఏ.ఎన్.ఎంలను మంత్రి స్వామి అభినందించారు.

ఎక్స్‌రే విభాగాన్ని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

టైమ్ స్కేలు అమలు చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గ్రామ రెవెన్యూ సహాయకులకు తెలంగాణలో అమలు చేస్తున్న విధంగా డిఏను జీతంతో కలిపి టైం స్కేల్ చెల్లించాలని విఆర్‌ఏలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు వీఆర్‌ఏల సంఘం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. సంఘ జిల్లా నాయకురాలు పి.జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్రం రాకపూర్వమే బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం ఏక పక్షంగా రద్దు పరచి, వాటి స్థానంలో లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టినట్లు దుయ్యబట్టారు. కార్మికుల జీవితాలకు విఘాతం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ రద్దుతో పాటు వీఆర్‌ఏల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దానం, వి.యేసు, నాగరాజు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా

ధర్నా చేస్తున్న విఆర్‌ఏలు

పోతురాజు కాల్వ నిర్మాణానికి నిధులిస్తాం..

పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని ప్రధాన మురుగు నీటి కాల్వ పోతురాజు కాల్వ నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర నీటిపారుద శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. గురువారం నాయంత్రం మంత్రి రామానాయుడు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలసి పోతురాజు కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ 2014-19 కాలంలో పోతురాజు కాల్వ ఆధునీకరణ పనులకు నిధులు కేటాయించామన్నారు. వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ ప్రక్రియతో నిర్మాణ పనులలో తీవ్ర జాప్యం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోతురాజు కాల్వ ఆధునీకరణ పనులు మళ్ళీ ఊపందుకున్నాయన్నారు. కాల్వ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోతురాజు కాల్వ నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయించి అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతురాజు కాల్వ పనులు పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే దామచర్ల

పోషకాహార లోపం నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా వారికి సరైన పోషకాహారం అందించేలా శ్రద్ధ తీసుకోవడంతో పాటు బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా, సిడిపిఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖ ద్వారా చేపడుతున్న 0 - 6 సంవత్సరాల పిల్లల ఆధార్ ఎన్ రోల్‌మెంట్, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి, బాల్య వివాహాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలు వంటి కార్యక్రమాల అమలు పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సువర్ణ, డిసిపిఓ దినేష్ కుమార్, సిడిపిఒలు పాల్గొన్నారు.

పేదలకు సాయం కోసం

మార్గదర్శకులకు గుర్తించండి

అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ, ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం (పి-4) పథకంలో భాగంగా పేదలకు సహాయం చేసేందుకు అవసరమైన 'మార్గదర్శ' కులను త్వరగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా చేపట్టాల్సిన చర్యలపై బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 'బంగారు కుటుంబాల' కింద జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. వివిధ ప్రభుత్వ పథకాలతో పాటు వీటికి అవసరమైన సహాయం చేసేలా మార్గదర్శకులను గుర్తించేందుకు ఆగస్టు 15వ తేదీ డెడ్‌లైన్ కాబట్టి త్వరగా గుర్తించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో బంగారు కుటుంబాలుగా పేర్కొన్న వాటిలో పొందగోరే సహాయాన్ని నిర్దిష్టంగా గుర్తించాలని ఆమె చెప్పారు. ఆ మేరకు మార్గదర్శకులను వాటితో అనుసంధానం చేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, బంగారు బాల్యం కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి గిరిధర్‌శర్మ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- అర్హులకు ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తాం..
- మంత్రులు నిమ్మల, గొట్టిపాటి, స్వామి
- ఒంగోలులో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభ

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల ధక్పధంతో ఉన్నారని రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డిబివి స్వామి పేర్కొన్నారు. ఒంగోలు విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఎపియుడబ్ల్యుజె) 36వ రాష్ట్ర మహాసభ బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి నియోజకవర్గ కేంద్రంలో పాత్రికేయులకు ఇళ్ల స్థలాల మంజూరుకు కషిచేస్తానని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాలు ఎన్నో వచ్చాయని, దీంతో ఏ వార్త అయినా వెంటనే ప్రజల వద్దకు చేరుతుందన్నారు. వార్తల విషయంలో పాత్రికేయులు అదేవిధంగా సామాజిక మాధ్యమాల వారు నిజాయతీగా ఉండాలని, ఫేక్ న్యూస్‌ను వ్యాపింపజేస్తే అది సమాజానికి మంచిది కాదన్నారు. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల కమిటీని నియమించారని, త్వరలో రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు చేస్తామన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి పత్రికా రంగంతో ఎంతో అనుబంధం ఉందని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేయటానికి తాను సిద్ధంగా ఉంటానన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ఒంగోలులో జర్నలిస్ట్ కాలనీ నిర్మాణానికి తనవంతు సహకారాన్ని అందజేస్తానన్నారు. తమ తాత దామచర్ల ఆంజనేయులు పేరిట సొంత నిధులతో ప్రెస్ క్లబ్ నిర్మాణం చేస్తామని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే జర్నలిస్టుల కోసం విశ్రాంతి గదులను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) ప్రెసిడెంట్ కె.శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బిఎన్ విజయకుమార్, ముక్కు ఉగ్ర నరసిం హా రెడ్డి, ఏలూరి సాంబశివ రావు, ముత్తుముల అశోక్ రెడ్డి, మార్టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టిడిపి దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఐజేయు జనరల్ సెక్రటరీ బల్వీందర్ సింగ్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, ఏపియుడబ్ల్యుజె ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. సురేష్, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వి రమణ, దాసరి కనకయ్య, ఏపి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి.వెంకట్రావు, సరస్వతీ విద్యాసంస్థల అధినేత ఏవి రమణా రెడ్డి, పలువురు యూనియన్ నాయకులు, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షేక్ దావూద్

దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక భవాని సెంటర్ నందు వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు నూర్ బాషా దూదేకుల ఆత్మీయ స్థానిక సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ షేక్ దావూద్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు వివిధ కార్పొరేషన్లను ప్రకటించినప్పటికీ తమకు మాత్రం నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు. బీసీ కులాల్లో తాము 20 లక్షల మంది ఉంటే ప్రభుత్వం మాత్రం 3లక్షల మందిని చూపిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణ సర్వే చేసేటప్పుడు ఇండియన్ ఇస్లాం దూదేకులమని చెప్పడం ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందగలమని తెలిపారు. కార్యక్రమంలో కొటికలపూడి శ్రీను, షాజహాన్, షేక్ సుభాని, షేక్ మాబులు, వేల్పూరి మస్తాన్, వేల్పూరి మొగలా సాహెబ్, దావల్, షైక్ శ్రీను బాషా పాల్గొన్నారు.

మహిళకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. పట్టణంలోని కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీకి చెందిన లింగాల రాజ్యలక్ష్మి అనే మహిళ ఐదు నెలల క్రితం పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ రాజ్యలక్ష్మి భర్త కర్లపాలెం తాహశీల్దారు కార్యాలయంలో గుమస్తాగా పని చేస్తూ 2011లో మరణించారు. అప్పటి నుండి రాజ్యలక్ష్మి కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ సహాయ సహకారాలు అందలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుటుంబానికి రావాల్సిన సహాయం అందిస్తే రాజ్యలక్ష్మి మెరుగైన వైద్య చికిత్స చేయిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, భీమా కోటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు పాల్గొన్నారు.

తిమ్మాయిపాలెంలో ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం సచివాలయం నందు ఈనెల 26, 27తేదీల్లో ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డుకు సంబంధించిన సేవలను అందించనున్నట్లు సచివాలయ సిబ్బంది తెలిపారు. ఆధార్ సేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో కొత్తగా నిర్మించిన విద్యుత్తు టవర్ లైన్ పనుల కారణంగా కొత్తదామావారిపాలెం, నరసరావుపేట రోడ్డు పెద్ద మసీదు సెంటరు, భవాని సెంటర్ చుట్టు పక్కల ప్రాంతాల నందు గురువారం విద్యుత్తు అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. పట్టణ వాసులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కార్మిక అధికారులతో చర్చలు సఫలం

- గుంటూరు జెసిఎల్ సమక్షంలో చర్చలు
- ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి

ప్రజాశక్తి - చీరాల

ఐఎట్‌టిడి చీరాల బ్రాంచ్ కార్మికుల సమస్యలపై సిఐటియు అనుబంధ ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్టిడి కంపెనీ వర్కర్స్ రాష్ట్ర నాయకత్వం చేసిన వినతులపై గుంటూరు జెసిఎల్‌తో జరిపిన చర్చలు సఫలమైనట్లు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి తెలిపారు. గత మూడు నెలలుగా సిఐటియు అనుబంధ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం వివిధ సందర్భాల్లో యాజమాన్యంకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అయితే సమస్య పరిష్కారం కాకపోవడంతో కార్మిక శాఖ ఉన్నత అధికారులను కలసి క్యాజువల్ కార్మికుల సమస్యలు లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. కార్మికులు సమస్యలపై యాజమాన్యానికి, లేబర్ అధికారులకు ఇచ్చిన వినతులపై గుంటూరు ఐటిసి లిమిటెడ్ ఏబిడి ఈఆర్ఎం టిఎ పవన్ కుమార్, జెసిఎల్ బాలు నాయక్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గోసాల సుధాకర్, కె ధనలక్ష్మి, ఫెడరేషన్ నాయకులతో జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. ఈ సందర్భంగా ఈఆర్ఎం మాట్లాడుతూ ఐటిసి బదిలీలను క్లాస్ బిగా తీసుకునేందుకు ప్రణాలు సిద్ధం చేశామని, ఆదిశగా బదిలీల బోర్డు వేసామని అన్నారు. మిగిలిన మరో సమస్య కెవైసీ కానివారిని కూడా విధుల్లోకి తీసుకుంటామని అన్నారు. అయితే ఫెడరేషన్‌ను విచ్ఛిన్నం చేయాలని అనుకునే వారిని చర్చలకు జెసిఎల్ అంగీకరించలేదని అన్నారు. గుర్తింపు సంఘమైన సిఐటియు అనుబంధ ఫెడరేషన్‌తోనే చర్చలు జరిగాయని తెలిపారు. ఈ చర్చల్లో కోశాధికారి పఠాన్ కాలేషా, రాష్ట్ర నాయకులు శామ్యూల్ రాజు, కొట్టు సూర్యనారాయణ, నాగేశ్వరరావు, పోతురాజు, ఎం వసంతరావు, నీలాంబరం, ఎన్ నాగరాజు, తిరుమలరావు, బాలాజీ, మణికంఠ పాల్గొన్నారు.

గుంటూరు జెసిఎల్ చర్చలకు హాజరైన ఫెడరేషన్ నాయకులు

మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం

ఉప్పుటూరులో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

పంగులూరులో ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పర్చూరు

మారకద్రవ్యాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని ఉప్పుటూరు హెూమియో వైద్యుడు డాక్టర్ డి చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక హెూమియో వైద్యశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. వైద్యుడు సూచించని, మెడికల్ షాపుల్లో దొరకకుండా అక్రమంగా గంజాయి, కొకైన్, మార్ఫిన్, కోడిన్ వంటి వాటినే మాదక ద్రవ్యాలు అంటారని చెప్పారు. వీటిని సేవించడం లేదా అక్రమంగా రవాణా చేయడం రెండూ చట్టరీత్యా నేరమని చెప్పారు. అవి మన మెదడు, నరాలు, గుండె, ఉపిరితిత్తులు, కాలేయం, జీర్ణ వ్యవస్థ, కిడ్నీలపై దుష్ప్రభావం చూపుతాయని తెలిపారు. ఈ మత్తు పదార్థాలకు బానిసలు కావడంవల్ల కేవలం ఆరోగ్యాన్ని కోల్పోవడమే కాకుండా ఆస్తి నష్టం, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడడం, కుటుంబాలు రోడ్డు పాలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మద్యపానం, ధూమపానం వీటికోవకే వస్తాయని తెలిపారు. మన దేశంలో 10 నుంచి 70ఏళ్ల మధ్య వయస్కుల్లో 14శాతం మంది మద్యపానం చేస్తున్నారని చెప్పారు. ఉత్తర ప్రదేశ్ మాదక ద్రవ్యాలు సేవించడంలో దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. హెూమియోపతిలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల విరుగుడుకు మందులు ఉన్నాయని అన్నారు. కావున మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. మారకద్రవ్యాలు సేవించి బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని సిడిపిఓ జి సుభద్ర పేర్కొన్నారు. స్థానిక బిఎఆర్ అండ్ టిఎ జూనియర్ కళాశాల్లో జరిగిన అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ శేష కుమారి, సూపర్వైజర్ దీపా దేవి పాల్గొన్నారు.

కారంచేడు : మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితాన్ని కాపాడుకోండని నిషాముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎన్ హై స్కూలులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు, ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, జీవితాన్ని కాపాడుకోవాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మత్తు రహిత, ఆరోగ్యవంతమైన భారత్‌ను నిర్మించాలని, మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్వైజర్ హిమబిందు, హెచ్ఎం ఎన్ సామ్రాజ్యం, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పంగులూరు : అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల హెచ్ఎం కె రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటిని దరిచేరినీయకుండా చూడాలని కోరారు. మత్తు పదార్థాల వల్ల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు పొందేందుకు కష్టపడాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ జయప్రద, అంగన్వాడీ కార్యకర్తలు డి స్వర్ణలత, పి రజిని కుమారి, పి సరోజినీ, కె అన్నమ్మ, ఎన్ పీరాబి, సిహెచ్ సుకన్య పాల్గొన్నారు.

వేటపాలెం : మండలంలోని బిబిహెచ్ జూనియర్ కాలేజీ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, దేశాయిపేట పాఠశాల్లో మత్తు పదార్థాలు వాడకూడదని, వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ సిడిపిఓ డి ఝాన్సీ బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతుగా యువత చైతన్యం కావాలని అన్నారు. జీవితానికి హాయ్ చెప్పండి, మత్తు పదార్థాలకు నో చెప్పండని విద్యార్థినీ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ బి బాలసుబ్రహ్మణ్యం, హెచ్ఎం డి సరోజినీ, బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీ సభ్యులు బట్టమోహనరావు, హై స్కూలు ఇన్చార్జి సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జ పుష్పవల్లి, పిడిలు బి బాబాయ్‌శెట్టి, దేవ బిక్షం పాల్గొన్నారు.

కారంచేడులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ప్రమాణం చేయిస్తున్న వేటపాలెం సిడిపిఒ ఝాన్సీ

మహిళలు హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

రాజ్యాంగంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక స్వపరిపాలనలో మహిళా నాయకత్వం పెంపొందించేందుకు వారికి సగభాగం రిజర్వేషన్లు కేటాయించి అధికారం కల్పించినప్పటికీ మహిళలు పూర్తి స్థాయిలో అవకాశాలను ఉపయోగించు కోలేకపోతున్నారని జెడ్‌పి డిప్యూటీ సిఇఓ చొప్పర కృష్ణ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం జరిగిన మహిళా సర్పంచుల శిక్షణను డిప్యూటీ సిఇఓ పరిశీలించారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మహిళా సర్పంచులు తమ పదవీ బాధ్యతల నిర్వహణలో ఇతరులపై ఆధారపడకుండా స్వయం నిర్ణయాధికారంతో తమ శక్తి సామర్థ్యాలు అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడిఓ బి బాబురావు, డిప్యూటీ ఎంపిడిఓ అయినంపూడి శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్స్ పల్నాటి శ్రీరాములు, జున్ను మరియమ్మ, గాయత్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చొప్పర కృష్ణ

వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్

ప్రజాశక్తి - పంగులూరు

వృద్ధులు, వికలాంగులకు, మంచంలో ఉన్న కార్డు దారులకు చౌక ధరల దుకాణానికి సంబంధించిన డీలర్లు సరుకులను ఇంటి వద్దకే తీసుకెళ్లి పంపిణీ చేయాలని తహశీల్దారు పి సింగారావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డీలర్లు ఈనెల 26నుండి 30వరకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జూలై మాసానికి సంబంధించి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. మండలంలోని వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దనే ఉండి డీలర్లకు సహకరించి జూలై మాస సరుకులు తీసుకోవాలని కోరారు. సిబ్బందితో సహకరించాలని కోరారు.

పంట సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

మాట్లాడుతున్న పంగులూరు ఎఒ సుబ్బారెడ్డి

మాట్లాడుతున్న యద్దనపూడి ఎఒ కుమారి

ప్రజాశక్తి - పంగులూరు

పంటల సాగులో రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని ఎఒ డి సుబ్బారెడ్డి కోరారు. దీని ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. మండలంలోని అలవలపాడు, జాగర్లమూడి వారిపాలెం గ్రామాల్లో రైతులతో ఆయన మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయటం వల్ల అధిక దిగుబడులు సాదించవచ్చని చెప్పారు. రైతులు తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పచ్చి రొట్ట పైర్లు సాగు చేసి పూతదశలోనే భూమిలో కలియదున్నాలని అన్నారు. పొగాకుకు పంటకు ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. పొగాకు నారుమడులు కూడా ఏ రైతు సాగు చేయవద్దని రైతులను కోరారు. కార్యక్రమంలో విఎఎ దిలీప్, దిల్జా పాల్గొన్నారు.

అద్దంకి : రసాయన రహిత సేద్యానికి రైతులు సిద్ధం కావాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని ఉప్పలపాడు, వెంపరాల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం వలన పంటల్లో రసాయన అవశేషాలు కలిగి ఉండటం వలన ఎగుమతి చేసిన ఉత్పత్తులు తిరస్కరించ బడుతున్నాయని అన్నారు. పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విఎఎ రఫీ, ఎఇఒ కోటేశ్వరరావు, భైరపునేని సత్యనారాయణ పాల్గొన్నారు.

బట్టిప్రోలు : మండల పరిధిలోని ఓలేరు, గొరిగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎఒ బి బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో సాగు నీరు ముందుగానే విడుదల చేస్తున్నందున రైతులందరూ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. కౌలు రైతులందరూ విఆర్ఒలను కలిసి కౌలు రైతు గుర్తింపు కార్డులు తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒలు కె లక్ష్మీ ప్రసన్న, టి అఖిల, విఎఎలు జి జ్యోతి, కవిత, విఆర్ఒ సురేష్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని చిమట వారిపాలెం, వింజనంపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ కుమారి మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ పొగాకు కంపెనీల ప్రతినిధులు చెప్పే మాటలు నమ్మి పొగాకు సాగు చేసి మోసపోవద్దని తెలిపారు. పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన పత్తి, జొన్న, మొక్కజొన్న, శనగ, మిరప, ఇతర పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. చుక్కిలో ఎకరానికి 20కిలోల జింక్ సల్ఫేట్ చల్లుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విఎఎలు సుదర్శన్, సత్య, గ్రామ పెద్దలు సుధీర్, రంగారావు, వీర శంకర్రావు పాల్గొన్నారు.

రేపల్లె : కౌలు రైతులు సిసిఆర్సి కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎఒ ఎ మహేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని అరవపల్లి, నల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల కార్డులకు దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో 6550 కార్డులు ఉండగా ఇప్పటి వరకు 777 కార్డులు మాత్రమే దరఖాస్తులు వచ్చాయని అన్నారు. కౌలు రైతు కార్డుల వల్ల అన్నదాత సుఖీభవ, రాయితీపై విత్తనాలు, ఎరువులు, ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్ట పరిహారానికి ఉపయోగ పడుతుందని తెలిపారు.

మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కె వెంకటకృష్ణ

మాట్లాడుతున్న భట్టిప్రోలు ఎఒ బ్రహ్మరెడ్డి

మాట్లాడుతున్న రేపల్లె ఎఒ మహేష్‌బాబు

సరుకులు పంపిణీలో పాల్గొన్న వృద్ధులు

వృద్ధాశ్రమానికి సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వంకాయలపాడులో లక్ష్మీ మహిళా మండలి నిర్వహిస్తున్న ఆసరా వృద్ధాశ్రమలో సహృదయ ఫౌండేషన్ (అమెరికా) సహకారంతో రూ.20వేలు విలువైన ఒక నెలకు సరిపోవు బియ్యం, కిరాణా సరుకులను బుధవారం అందజేశారు. వైఆర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈదర రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన తాడివాక బిందు ఏర్పాటు చేసిన సహృదయ ఫౌండేషన్ ద్వారా గత రెండేళ్లుగా ఈ వృద్ధాశ్రమానికి సహాయం చేయటం గొప్ప విషయమని తెలిపారు. ఎలాంటి ఆదరణ లేని వృద్ధులను ఆదుకోవడం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలని పేర్కొన్నారు. సహృదయ ఫౌండేషన్ తాడివాకు బిందుకు కృతజ్ఞతలు తెలిపారు. సేవలు ఇలాగే కొనసాగాలని కోరారు. మహిళా సంఘ సేవకురాలు ఇ రామలక్ష్మి, సంస్థ కో ఆర్డినేటర్ భవనం సాయి, లక్ష్మీ మహిళా మండలి అధ్యక్షురాలు భవనం జయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు

హెల్మెట్‌తో ప్రయాణం సురక్షితం

ప్రజాశక్తి - పంగులూరు

ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు సూచించారు. మండలంలోని కసాపురం రోడ్డు దగ్గర వాహనాలు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించుకుంటూ అన్ని రకాల అనుమతులు దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ అనుమతులన్నీ కలిగిన వాహనాలు మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. పరిమిత వేగంతో ప్రయాణం చేస్తే సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవచ్చని అన్నారు.

మాట్లాడుతున్న మాచవరపు జూలీయాన్

రాజకీయ అండతోనే సముద్రం కబ్జా

ప్రజాశక్తి - చీరాల

ప్రకృతి వైపరీత్యాలు, తుఫాను ప్రభావం వచ్చినప్పుడు మత్స్యకారులు తమ పడవలను నిలుపుకునే కాలువ సీమౌత్‌ను రియల్ ఎస్టేట్ వ్యాపారి బుర్ల వెంకట్రావు నిబంధనలు ఉల్లంఘిస్తూ రాజకీయ అండతోనే మూసివేశారని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియాన్ అన్నారు. దళిత మహాసభ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడివి పంచాయతీలోని పల్లె కారులు, చీరాల, బాపట్ల మధ్యలోని ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ సముద్రంలో కలిసే వద్ద తమ పడవలు నిలుపుకునే ప్రాంతంలో సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఆక్రమణకు పాల్పడుతున్న విషయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆందోళన చేస్తుంటే కలెక్టర్ స్పందించకపోవడం రాజకీయ నాయకులు మెప్పుకోసమేనని ధ్వజమెత్తారు. బాపట్ల డిఎస్పి నిజ నిర్ధారణ కమిటీగా వెళితే అడ్డుపడడం ఎమ్మెల్యే ఒత్తిడితోనే జరుగుతుందని ఆరోపించారు. దీనిపై కలెక్టర్ ఉన్నత స్థాయి కమిటీ వేస్తారని, తక్షణమే దానిపై కమిటీ వేసి భూ ఆక్రమణ జరగకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ తంతు అంతా ప్రభుత్వానికి తెలిసి కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. చీరాల పర్యటనకు వచ్చిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్థానిక సమస్యలపై భూ కబ్జాదారులపై నోరెత్తి మాట్లాడకపోవడం చూస్తుంటే కూటమి ప్రభుత్వానికి కొమ్ము కాస్తుందని అన్నారు. సమావేశంలో దళిత మహాసభ నాయకులు గొర్రెముచ్చు ఏలీయా, రమేష్ బాబు, దిలీప్, ప్రతాప్, పేర్లి రత్నం, పోతురాజు పాల్గొన్నారు.

రైతులు విత్తన శుద్ధి చేసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమర్తలూరు మండలం యాడవూరు, కూచిపూడి రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎఒ ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రైతులు వరి వెద సాగులో వరి విత్తనం ఎంపిక, విత్తన మోతాదు, విత్తనశుద్ధి, ట్రాక్టర్ ద్వారా విత్తేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కూచిపూడి పశు వైద్యశాల అసిస్టెంట్ సర్జన్ శివపార్వతి మాట్లాడుతూ 75శాతం సబ్సిడీపై పశువుల మేత, జొన్న విత్తనాలు ఇస్తున్నామనీ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం అవశ్యకత రైతులకు క్లస్టర్ ఇంచార్జి సువర్ణారావు వివరించారు. ఎఇఒ బి మణికంఠ, విఎఎలు ఓ ప్రవల్లిక, కె తిరుపతిరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంకొల్లు ఎఒ ఎన్ మేరమ్మ

ఇంకొల్లు : మండలంలోని ఇడుపులపాడు, ఇంకొల్లు పంచాయతీ శివారు గ్రామమైన గొల్లపాలెం గ్రామాల్లో పొలంపిస్తుంది కార్యక్రమం ఎఒ ఎన్ మేరెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కొల్లూరు : మండలంలోని చిన్న పులివర్రులో ఎఒ వి నరేంద్రబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వరి విత్తన శుద్ధి, వరి నారు పెంచే విధానంపై అవగాహన కల్పించారు. కిలో వరి విత్తనాలకు మూడు గ్రాములు కార్బన్ డిజమ్ కలిపి రెండు రోజులు తర్వాత నారుమడిలో చల్లుకోవాలని తెలిపారు. రైతులకు కౌలు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరత్న కుమారి, ఎఇఒ ఎం ప్రభాకరరావు, బిఎన్ వంశి, కె విజయ్ కుమార్, ఎన్ రాంబాబు పాల్గొన్నారు.

వేమూరు : మండలంలోని పెనమర్రు, కోడిపర్రులో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఒ ప్రేమసాగర్ మాట్లాడుతూ రైతులు పంటల భీమా చేయించుకోవాలని కోరారు. వరి పంటకు ఎకరాకు రూ.800 చొప్పున భీమా చేయించుకోవాలని కోరారు. నేరుగా యాప్‌లో కట్ట వచ్చన్నారు. వరి పంటకు ఆగస్టు 15లోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు.

కర్లపాలెం : విత్తన శుద్ధి చేయటం వలన తెగుళ్ల నివారించవచ్చని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలంలోని దుండివారి పాలెంలో రైతులతో మాట్లాడారు. వేరుసెనగలో తీసుకోవాల్సిన మెళుకువలు వివరించారు. జిప్సం 200 కెజిలు ఎకరాకు 30నుండి 40 రోజుల మధ్య పూత దశలో ఊడలు దిగక ముందు నేలలో వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ సుమంత్ కుమార్, ఎఇఒ భాగ్యలక్ష్మి, విఎఎ సునీత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లూరు ఎఒ నరేంద్రబాబు

మాట్లాడుతున్న కో- ఆర్డినేటర్ డాక్టర్ మురళి నాయక్

పందెం రాయుళ్లు, కోళ్లను పట్టుకున్న పోలీసులు

కోడిపందేల స్థావరంపై దాడి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని దుద్దుకూరు పొలాల్లో కోడి పందేలు నిర్వహిస్తుండగా ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు ఆ స్థావరంపై దాడి చేసి పట్టుకున్నారు. ఎస్ఐ జి సురేష్ సమాచారం మేరకు ఆరుగురు వ్యక్తులు, కోళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.3300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

డిప్యూటీ ఎంపిడిఒగా సుబ్బారావు

ప్రజాశక్తి - కొల్లూరు

డిప్యూటీ ఎంపిడిఒగా బి సుబ్బారావు ఉద్యోగ బాధ్యతలు బుధవారం తీసుకున్నారు. ఆయన ప్రకాశం జిల్లా చిన్నగంజాం నుండి కొల్లూరుకు బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన పి సునీత ఎంపిడిఒగా పదోన్నతి పొంది ప్రకాశం జిల్లా మండ్లమూరుకు బదిలీ అయ్యారు.

బి సుబ్బారావు

పిల్లలు బడిలోనే ఉండాలి

- స్టూడెంట్స్ ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బడి ఈడు పిల్లలు 100 శాతం బడిలోనే వుండాలని, అందుకనుగుణంగా స్టూడెంట్స్ ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో సమావేశమై స్టూడెంట్స్ ఎన్‌రోల్‌మెంట్, స్టూడెంట్స్ అటెండెన్స్, స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని, జిల్లాలో బడి ఈడు పిల్లలు 100 శాతం బడిలోనే ఉండాలన్నారు. అందుకనుగుణంగా స్టూడెంట్స్ ఎన్‌రోల్‌మెంట్‌పై మండల విద్యా శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా నాణ్యమైన విద్యనూ అందించేలా కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేయడంతో పాటు ఆ ఉద్దేశాన్ని ప్రతి విద్యార్థికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. టీచర్‌తో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే సంబంధిత ఉపాధ్యాయుడిపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, మండల విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.

15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా కృషి

- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలి
- పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా ఈ సంవత్సరం 15 శాతం వృద్ధిరేటే లక్ష్యంతో వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఆమె సూచించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం కలెక్టర్ వ్యవసాయ మరియు దాని అనుబంధ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతి, తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. రైతుల్లో కూడా ఈ విషయాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. జిల్లాలో భూసార పరీక్షల్లో భాగంగా 34,293 మట్టి శాంపిల్స్ లక్ష్యంగా కాగా వంద శాతం సాధించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో పొలం బడి కార్యక్రమం పటిష్ఠంగా అమలు జరగాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 46,015 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు మంజూరు లక్ష్యం కాగా, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కౌలురైతులకు కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. డ్రోన్ వినియోగం ముందు డ్రోన్ వినియోగం తరువాత ఎంత పంట దిగుబడి వచ్చిందో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికలు రూపొందించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు

స్వర్ణాంధ్రలో భాగంగా జిల్లాలో పాడిపరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా ప్రణాళికలు రూపొందించి అందుకనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ బి.రవి, మత్స్య శాఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుస్థిరమైన జీవనోపాధి లక్ష్యాల కోసం

చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'ఒక ఇంటికి ఒక సుస్థిరమైన జీవనోపాధి లేదా పారిశ్రామికవేత్త' తయారుచేయటం కోసం అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, బాపట్ల 2025- 26 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు సుస్థిరమైన జీవనోపాధి లక్ష్యాల వార్షిక ప్రణాళిక సాధన లో మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఆ విధంగా వార్షిక ప్రణాళిక తయారు చేయడమైందన్నారు. జిల్లాలో 15 శాతం వృద్ధి లక్ష్యసాధన దిశగా పి4 కుటుంబ సభ్యుల, స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాధులను మెరుగు పరిచే దిశలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ శాఖలను సమన్వయం పరుచుకుంటూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా పి4 కార్యక్రమంలో భాగంగా పవన్ అనే వ్యక్తికి 51 వేలు ఆర్థిక సహాయం అందించారని ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలకు

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

అందించిన సహాయాన్ని పి4 పోర్టల్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. పి.ఎం సూర్యఘర్ పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ సదుపాయం కల్పించాలని ఆదిశగా ఎంపీడీవోలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ పథక లబ్దిదారులకు 35 శాతం, షెడ్ నెట్స్ కింద 50 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఆంజనేయులు, డిపిఓ ప్రభాకర్, ముఖ్య ప్రణాళిక అధికారి షాలేం రాజు, బాపట్ల డివిజనల్ విజయలక్ష్మి, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, రేపల్లె డివిజ్‌వో పద్మ, మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు భవనాల కోసం

2.80 ఎకరాలు సిద్ధం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమి సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో జిల్లా కోర్టు భవన సముదాయానికి కావలసిన భూమి సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ సిసిఎల్ఏ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. కోర్టు నిర్మాణానికి పది ఎకరాల భూమి కావాలని న్యాయమూర్తి కోరినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న 2.80 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదేనన్నారు. భూమికి సంబంధించిన దస్త్రాన్ని సంబంధిత న్యాయమూర్తికి పంపుతామని చెప్పారు. సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ డి ఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, వ్యవసాయశాఖ అధికారి రామకష్ణ, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల దరఖాస్తులు సమగ్ర పరిశీలన

- అర్హుల వివరాలు అప్‌లోడ్ చేయండి
- కలెక్టర్లకు సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఉదయం విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, వర్చువల్‌గా అన్ని జిల్లాల కలెక్టర్ల తో సమావేశమై పిజిఆర్ఎస్‌లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపు, రీ సర్వే పురోగతి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్ఠంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నివేశన స్థలాల కేటాయింపునకు సంబంధించి అందుబాటులో ఉన్న స్థలాల వివరాల డేటాను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల్లో జరుగుతున్న రీసర్వే ప్రక్రియ పటిష్ఠంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జెసి ఆర్ గోపాల కృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వర కుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, ల్యాండ్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

టిబి (క్షయ) వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని జాతీయ ఆరోగ్య సంస్థ అడిషనల్ సెక్రటరీ ఆరాధన పట్నాయక్ కోరారు. బుధవారం ఆరాధన పట్నాయక్ ఢిల్లీ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించి టిబి ముక్త్ భారత్ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా టిబి వ్యాధిని గుర్తించడానికి ప్రచార కార్యక్రమం ఈనెల రెండవ తేదీ నుండి మొదలైందని, దీనిని 100 రోజులపాటు కొనసాగించి నిర్వహించడం చేయాలన్నారు. వీక్షణ సమావేశంలో కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు జిల్లాలో వనరబుల్ పాపులేషన్ 3,42,965 మంది ఉన్నారని, వారిలో 15,985 మందికి స్క్రీనింగ్ చేయడమైనదని చెప్పారు. వారిలో 39 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డిటిసి కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిటిసి సుశీల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో బుధవారం కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, రిమ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. వైద్య శిబిరంలో 85 మంది డ్రైవర్లు, డిటిసి సిబ్బందికి ఒంగోలు కిమ్స్ వైద్యులు వైద్యసేవలందించి.. మందులు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని డిటిసి సుశీల ప్రారంభించారు. ఈ సందర్భంగా డిటిసి ఆర్.సుశీల మాట్లాడుతూ డ్రైవర్ల మెరుగైన ఆరోగ్యం కోసం నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించిన కిమ్స్ హాస్పిటల్ వైద్యులు, రక్తదాన శిబిరం నిర్వహించిన రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్

రక్తదానం చేసిన వారికి జ్యూస్ అందజేస్తున్న డిటిసి సుశీల, ఎంవిఐలు

ఇన్‌స్పెక్టర్లు కిరణ్ ప్రభాకర్, రామచంద్రరావు, సురేంద్ర ప్రసాద్, ఏఎంవిఐలు జయప్రకాష్, ధర్మేంద్ర, భాను ప్రకాష్, ఏవో సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.